# నిన్న కురిసిన పూలవాన


''ఆ అమ్మాయిది రెండక్షరాల పేరు. రాధ, సుధ, మధు... ఏదైనా అనుకోండి, మీ ఇష్టం. ఆ రెండక్షరాలు అంటే నా కెంత ఇష్టమో మాటల్లో చెప్పలేను. అది నాకు రామనామం. రామ కోటిలా ఆ అక్షరాలతో ఎన్ని కాగితాలు నింపి వుంటానో, ఎన్నివేల గంటలు ఆ జపంతో గడిపి వుంటానో నాకే తెలీదు.

కొత్త పెన్ కొనేటప్పుడు సరిగా రాస్తుందో లేదో చూడ్డానికి షాపువాడు ఇచ్చే చిత్తు కాగితాల మీద చాలామంది శ్రీరామ అని రాస్తారు. కొంతమంది వాళ్ళ పేర్లు రాసుకుంటారు. నేను మాత్రం ఆ రెండక్షరాలనే రాస్తాను.

చీమ చిటుక్కుమన్నా వినిపించే నిశ్శబ్దం రాజ్య

సారీ, నేను మీలా రచయితను కాదు. నా ప్రేమ కథ ఎలా చెప్పాలో ఎక్కడ ప్రారంభించాలో తెలియక ఏదేదో మాట్లాడేస్తున్నాను...''

—పైడిపాల



చెప్పడం ఆపి దివాకర్ వంక చూశాడు ప్రభు. దివాకర్ ఖాళీ అయిన గ్లాసుల్ని మళ్ళీ ద్రవంతో నింపి ఒకటి ప్రభు చేతికి అందించాడు.

మందూ మార్బలం పెట్టుకొని ఎదురెదురుగా కూర్చున్నారు దివాకర్, ప్రభు.

సాధారణంగా రోజూ ఆ సమయానికి రెండు మూడు టేబుళ్ళ చుట్టూ జనంతో చతుర్ముఖ పారాయణంతో సందడిగా వుండే ఆ క్లబ్బు ఆ రోజు అంత నిశ్శబ్దంగా వుండడానికి కారణం — వర్షం పడుతున్న వాతావరణం.

ఆఫీస్ నుంచి నేరుగా క్లబ్బుకొచ్చిన ప్రభు కూర్చొని కూర్చొని ఎవరూ రాక వెళ్ళిపోవడానికి సిద్ధమవుతుండగా దివాకర్ వచ్చాడు. ఆ వాతావరణంలో యజ్ఞానికి ఎవరూ రారని నిర్ణయించుకొని ఆ ఇద్దరే ద్రవంతో చలి కాచుకుందామనుకున్నారు.

దివాకర్ ఆ క్లబ్బుకి పాత కాపు. ప్రభు అక్కడ అడుగు పెట్టి నెల కూడా కాలేదు. పేకలో తరచూ నష్టపోయినా ఎప్పుడూ గాత్రం పాడ్డం, చిరాకుపడ్డం మేలుతున్న గదిలో గడియారం చప్పుడులో నాకు వినిపించేవి ఆ రెండక్షరాలే.

పైపు సరిగా కట్టనప్పుడు దాన్నుంచి బకెట్లోకి నీళ్ళు బొట్టు బొట్టుగా రాలి పడుతుంటే ఆ శబ్దంలో వినిపించేది నాకు ఆ పేరే.

ఆ పేరు ఆ అందాల బొమ్మకి ఎవరు పెట్టారో కాని — వాళ్ళకు జోహారు. మధువొలికే చూపులూ, మాటలూ, నిజంగా ఆ అమ్మాయి ఓ అమృత కలశం. గ్రహణ కాలంలో రాహువు కొరికినప్పుడు అమృతాన్ని ధారలుగా చిందిస్తున్న చంద్ర బింబంలా వుందని గీత గోవిందంలో విరహంతో విలపిస్తున్న రాధ మొహాన్ని వర్ణించాడు జయదేవుడు. రాధ కళ్ళ నుంచి మాత్రమే అమృతం కురిసిందేమో కాని — 'అధరం మధురం, నయనం మధురం, వదనం మధురం' అన్నట్టు ఆ అమ్మాయి ఆపాద మస్తకమూ మధురమే.

'తా వలచింది రంభ తా మునిగినది గంగ' అని వూరికే అనలేదు' అని నన్ను వేళాకోళం చేయకండి గురువుగారూ! ఆ అమ్మాయిలో ఆ ప్రత్యేకత

వుంది. మీరామెను చూస్తే నేను చెప్పింది అక్షరాలా నిజమని తప్పకుండా ఒప్పుకుంటారు.

''రచయితను కాదంటూనే అద్భుతంగా చెపుతున్నారు. అఫ్‌కోర్స్ ఆ గొప్పతనం మీది కాదు — ప్రేమది. ప్రేమలో పడిన వాళ్ళకు కవిత్వం అబ్బడం సహజం. ఊ - కానివ్వండి.''

''నా కథ పూర్తిగా విన్న తర్వాత నన్నసహ్యించు కోరనీ, నన్నర్థం చేసుకొని సానుభూతితో నా కథ రాస్తారనీ నమ్మకంతో మీకు జరిగింది జరిగినట్టుగా చెపుతున్నాను.''

ప్రభు ఒక గుక్క సిప్ చేసి గ్లాస్‌ని టీపాయ్ మీద పెట్టాడు.

''ఆ మధ్య ఉపోద్ఘాతం గురించి ఓ మినీ కవిత చదివాను — అది విద్యుద్ఘాతం కన్నా భయంకర మైందని. మీరీ ముందు మాటలు మానేసి నిస్సంకో చంగా కథలోకి రావచ్చు'' లైటర్ తీసి సిగరెట్ వెలిగించాడు దివాకర్.

* * *

నియాన లైట్ల వెలుతురులో మెరుస్తున్న వాన చినుకుల్లో తడుస్తున్న ఆఫీసర్స్ క్లబ్ జలతారు పరదాల మధ్య వీణ శ్రుతి చేస్తున్న రాజకుమారిలా వుంది. విరిగి పడుతున్న కడలి అలల శబ్దం మృదంగ ధ్వానంలా వినిపిస్తోంది. వరండాలో టీపాయ్ మీద - ఎరగని ప్రభు ప్రవర్తన దివాకర్‌కి నచ్చింది. దివాకర్ పేరున్న కథా రచయిత. పత్రికలు చదివే అలవాటున్న ప్రభు తక్కువ కాలంలోనే దివాకర్‌కి బాగా దగ్గరయ్యాడు.

''మిమ్మల్ని చూస్తుంటే ఈ అలవాట్లు కొత్తగా చేసుకున్నట్టుంది'' అన్నాడు ఓ రాత్రి పది దాటిన తర్వాత తన స్కూటర్ మీద ప్రభుని డ్రాప్ చేయడానికి తీసుకెళ్తూ దివాకర్.

''ఎందుకలా అడిగారు?''

''మీకు పేకముక్కలు పట్టుకోవడమే సరిగా చేతకాదు. ఆపైన ఎన్నో సార్లు 'షో' అయినా మీరు చూపించలేదు.''

''మీరు బాగా అబ్జర్వ్ చేశారు. ఒంటరి తనంలో భయంకరమైన ఆలోచనల్ని భరించలేక ఈ నేస్తాల్ని ఇటీవలే తోడు తెచ్చుకున్నాను.''

''ఎందుకని? మిమ్మల్ని చూస్తుంటే ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్టుగా వుంటారు?''

''అవునండి. నాదో విచిత్రమైన కథ. నేనో శాపగ్రస్తుడ్ని. మీరు తీరిగ్గా వున్నప్పుడెప్పుడైనా చెపుతాను, అది మీకో మంచి కథా వస్తువు అవుతుంది.''

''ష్యూర్. తప్పకుండా కూర్చుందాం'' ప్రభుని రూమ్ దగ్గర దించి వెళ్ళిపోయాడు దివాకర్.

అలా ఇద్దరూ కూర్చునే అవకాశం ఇన్నాళ్ళకు రావడంతో ''మీకు అభ్యంతరం లేకపోతే ఈ రోజు నా కథ వింటారా?'' అన్నాడు ప్రభు.

''విత్ ప్లెజర్.'' తలూపాడు దివాకర్.

అలా కథ ప్రారంభమైంది...

* * *

''నేనిక్కడికి రావడానికి ముందు గోదావరి జిల్లాలో పనిచేసేవాణ్ణి. అది పట్నం, పల్లె కాని వూరు. అతికష్టమ్మీద వయసొచ్చిన ఆడపిల్లలు లేని ఓ పెంకుటింట్లో నాకు అద్దె గది దొరికింది. నా గది పక్కనే వున్న పైపు దగ్గరికి రోజూ మంచినీళ్ళు పట్టుకోడానికి చుట్టుపక్కల ఆడాళ్ళు చాలామంది వచ్చేవారు. నేను వాళ్ళ వైపు కళ్ళెత్తి చూడ్డానికి కూడా భయపడేవాణ్ణి. ఓ రోజు నీళ్ళు పొర్లిపోతున్న శబ్దం వినిపించి కిటికీలోనుంచి బయటకి చూశాను. పైపు కింద బిందె పెట్టి, నిండిపోయినా గమనించ కుండా మెరుపు తీగలాంటి ఓ అమ్మాయి నాకేసే తదేకంగా చూస్తోంది. అలా మొదటిసారి మా కళ్ళు కలుసుకున్నాయి.

నేను మాట్లాడదామంటే గొంతు పెగల్లేదు. నా కళ్ళు మాట్లాడాయేమో — ఆ అమ్మాయి సిగ్గుపడి పైపు కట్టేసి బిందె చంకన పెట్టుకొని వెళ్తూ, గుమ్మం దాటిన తర్వాత ఓ సారి వెనక్కి తిరిగి చూసింది. అది చూపో తూపో నాకు తెలియదు కాని పరవశం అంటే ఏమిటో తొలిసారి అప్పుడే తెలిసింది.

ఆ తర్వాత ఆమె నీళ్ళకొచ్చే సమయానికి ఎంత అర్జెంటు పని వున్నా నేను గదిలోంచి కదిలేవాణ్ణి కాదు. ఎప్పుడైనా నేను ఆఫీసు నుంచి రావడం ఆలస్యమైతే — తను కూడా నేను వచ్చిన తర్వాతే నీళ్ళకొచ్చేది. అంతటితో ఆగకుండా మా యింటి వాళ్ళతో బాగా చనువు పెంచుకొని యింటావిడతో 'ఆంటీ' వరస కలిపేసింది. దాంతో ఆ ఇంట్లో ఆ అమ్మాయి తరచూ దర్శనమిచ్చేది.

ఓ ఆదివారం మధ్యాహ్నం మా యింటివాళ్ళంతా మ్యాట్నీకి వెళ్తూ నాకు ఇల్లు అప్పగించి వెళ్ళారు. ఆ సమయంలో ఆ అమ్మాయి 'ఆంటీ' అంటూ లోపలకొచ్చి, అటూ ఇటూ చూసి నా గది గుమ్మం దగ్గర నిలబడింది. అంత క్లోజప్‌లో ఆ అమ్మాయిని చూసేసరికి నా వొళ్ళంతా సన్నని వణుకు ప్రారంభ మైంది.

పసుపు రంగు లంగా, జాకెట్. ఆపైన నల్లని వల్లెవాటు వేసుకున్న ఆ అమ్మాయి ఆ డ్రెస్‌లో మరింత ఆకర్షణీయంగా వుంది. వలుపైనా ఆ రంగులో ఏదో మెరుపుంది. చిగురుటాకుల్లాంటి పెదవులు, చారెడేసి కళ్ళు, పిరుదుల వరకు వేలాడుతున్న రెండు జెళ్ళు, బొమ్మ



''నా వివరాలన్నీ తనకు తెలుసట. ఆడవాళ్ళవంక కన్నెత్తి చూడని నాకు 'ముద్దపప్పు' అని పేరు పెట్టారట. అందుకే నేను తనకు మరీ మరీ ముద్దొచ్చానట... లవ్ లెటర్స్ ఎవరూ చూడకుండా కిటికీలోంచి విసిరేది. అధరం మధురం వదనం మధురం అన్నట్టు ఆ అమ్మాయి ఆపాదమస్తకమూ మధురమే...''

నడుము — నిజంగా ఆ అమ్మాయి నా కంటికి శిల్పంలా కనిపించింది.

''ఆంటీ లేరా? మిమ్మల్నే, ఏమిటలా చూస్తారు?'' అంటూ కళ్ళలోకి చూసింది.

''లేరు'' తడబడుతూ బదులు చెప్పి తల తిప్పుకున్నాను. నా కళ్ళకి ఎదురుగా ఓ సినిమా తార కాలెండర్ వేలాడుతుంది.

''ఆ బొమ్మ నా కంటే బాగుందా?'' అంటూ చనువుగా లోపల కొచ్చి ఆ కాలెండర్‌ను ముక్కలుగా చించేసింది. ఊహించని ఆమె సాహసానికి నేను నిశ్చేష్టుడినైపోయాను.

''కిటికీలోనుంచి దొంగ చూపులూ, దగ్గర కొస్తే నేల చూపులూనా?'' శ్రావ్యమైన ఆ గొంతులో సరిగమలు...

''కాలెండర్‌ను చించేసినందుకు శిక్ష వెయ్యనా మరి'' అన్నాను ధైర్యాన్ని కూడగట్టుకొని.

''వెయ్యండి చూద్దాం'' అంది కవ్వింపుగా.

చేతి కందిన జడ పట్టుకుని దగ్గరకు లాక్కొని బుగ్గ మీద సున్నితంగా... ఆమె సిగ్గుల మొగ్గలా ముడుచుకుపోయింది కాని అభ్యంతరం చెప్పలేదు. నేను మరికొంత చొరవ తీసుకోబోయాను.

''చనువిస్తే... సామెతగా'' — అని విడిపించు కొని బయటికి తుర్రుమంది.

అలా ఆ అమ్మాయితో నేను వూహించని పరిచయం ప్రేమలేఖల వరకూసాగింది. లవ్‌లెటర్స్

మడత పెట్టి జాకెట్లో దాచుకొని నీళ్ళ కోసం వచ్చినప్పుడు ఎవరూ చూడకుండా కిటికీలోంచి లోపలికి విసిరేది. తను పెద్దగా చదువుకోలేదట. మొదట ఒకటి రెండు ఉత్తరాల్లో రాసింది — తప్పులుంటే క్షమించవలెను అని. ఆ తర్వాత ఎప్పుడో చెప్పింది కూడా — తన తప్పులు చూసి నేను ఏమైనా అనుకుంటానని లెటర్స్ ముందు రఫ్‌గా రాసి ఆ తర్వాత ఫేర్ చేసి నాకు ఇచ్చేదట. ఆమె అమాయకత్వానికీ, ఆరాధనా భావానికీ నేను వరించిపోయాను.

నా వివరాలన్నీ తనకు తెలుసట. ఆడవాళ్ళ ఎంక తలెత్తి కూడా చూడని నాకు ఆ వీధి అమ్మలక్కలందరూ. కలిసి ముద్దపప్పు అని పేరు పెట్టారట. అందుకే నేను తనకు మరీ మరీ ముద్దొచ్చానట. మొదట్లో ఏం ప్రమాదమొస్తుందో అని సందేహించినా నేను కూడా ఆమెకు జాబులు రాయకుండా వుండలేకపోయాను. మా సంగతి వాళ్ళమ్మ పసిగట్టేనట్టుంది. మంచినీళ్ళు తీసుకురావడానికి ఆ అమ్మాయిని మానిపించి పనిపిల్లని పెట్టింది. ఇంటివాళ్ళ కోసం కూడా ఆ అమ్మాయి రావడం లేదు. అలవాటుపడిన నాకు ఆమెని చూడకపోతే పిచ్చెక్కిపోయినట్టు వుండేది.

ఓ రోజు పొద్దుటే బాత్‌రూమ్ కేసి వెళ్తున్న నాకు గోడ పక్కన ఏదో అలికిడైనట్టు వినిపించింది. ఆగి విన్నాను — గాజుల గలగలలు.

"మిమ్మల్నే" సన్నగా గాలి ఈల లాంటి పిలుపు.

ఇటుకల గోడ మధ్యలో నుంచి నేర్పుగా లాగిన ఇటుక కంతలో నుంచి చాపిన ఓ మృదువైన చేయి — ఆ చేతిలో ఓ ఉత్తరం... భయపడుతూ అందుకొని రూమ్‌లో కొచ్చి చదువుకొన్నాను. విరహవేదనని తన కొచ్చిన భాషలో రాసింది...

* * *

"విరహం అంటే గుర్తొచ్చింది ప్రభూ... గీత గోవిందం చదివానంటున్నారు కదా! అందులో కృష్ణుడి దగ్గరకు రాధ దూతికను రాయబారానికి పంపించిన ఘట్టంలో ఓ అద్భుతమైన కల్పన వుంది. ప్రియుడి స్మర్శకు దూరమై కామోపశాంతికి తడిసిన తామరాకును స్తనాల మీద కప్పుకొంటుంది రాధ. కాన్నీ అలా కప్పుకోవడం రాధ మనసులో వున్న కృష్ణుడికి మన్మథ శరాలు తగలకుండానని దూతిక కల్పించి చెపుతుంది. శృంగారాన్ని ఎంత అద్భుతంగా పండించాడండీ జయదేవుడు" - దివాకర్ కథ మధ్యలో కల్పించుకోకుండా వుండలేకపోయాడు.

"రియల్లీ ఫెంటాస్టిక్."

మరో రౌండ్‌కి తన గ్లాసుని కూడా నింపబోతుంటే ఆపి, "నన్ను క్షమించేసి మీరు తిసుకోండి' అని కథ చేప్పే మూడ్‌లోకి వెళ్ళిపోయాడు ప్రభు.

* * *

"ఆ రోజు నుంచి ఆ ఇటుక కంతే మాకు దిక్కయ్యింది. ఓ రోజు పరిచితమైన ఆ అమ్మాయి హమ్మింగ్ విన్పించి ఉత్తరం ఇద్దామని ఇటుక తొలగించి చూసేసరికి మనోహరమైన ఆ దృశ్యానికి నా కళ్ళు చాల్లేదు. ఆ అమ్మాయి స్నానం పూర్తిచేసి బట్టలు వేసుకుంటోంది. జీవితంలో మొదటిసారి ఓ స్త్రీని అలా చూడ్డం. ఇంకా నయం, మరో రెండు నిమిషాలు ముందైతే...! కంగారు పడుతుందనుకున్న ఆ అమ్మాయి మాత్రం 'తప్పు కాదూ' అన్నట్టుగా ముక్కు మీద వేలేసుకొని పైట వేసుకోకుండానే వచ్చి నా ఉత్తరం అందుకుంది. పులుకడిగిన ముత్యంలా మెరిసిపోతున్న ఆమెనంత దగ్గరగా చూసేసరికి ఆ గోడను కూలగొట్టి ఆమెను చేరుకోవాలన్నంత ఉద్రేకం కలిగింది. కాని ధైర్యం చాలక ఆమె చేతిని తాకి పెదవులకే కాదు, కళ్ళకూ అద్దుకున్నాను.

అలా గోడకవతల తనూ ఇవతల నేనూ నిలబడి ఎన్ని మధుర క్షణాల్ని పంచుకున్నామో — మా కళ్ళలో ఎన్ని ప్రేమ కావ్యాలు పరుగులెత్తాయో — స్మర్శలో ఎన్ని విద్యుద్వీణలు మౌన సంగీతాన్ని ఆలపించాయో ... అదొక కరిగిపోయిన మధుర స్వప్నం. చేజారిన స్వర్గం. ఆ తర్వాత మా రహస్య స్థావరం ఎవరు గమనించారో — ఆ దారి మూతపడిపోయింది.

"అసలు సంగతి కొద్దాం. ఓ రోజు ఎలా వచ్చిందో — తలుపులు తెరిచేసరికి కిటికీ దగ్గర ఆ అమ్మాయి రాసిన లెటర్ పడి వుంది. ఆ రోజు వాళ్ళమ్మ వూరికి వెళ్తుందట. తమ వైపు సందులో గోడకి నిచ్చెన వేసి వుంచుతాను. సరిగ్గా రాత్రి పన్నెండు గంటలకు రమ్మనమని ఆహ్వానం. ఆ రాత్రి నేను గోడ దగ్గర తచ్చాడ్డం మా యింటి వాళ్ళు గమనించినట్టు అనుమానం కలిగింది. అందు కని సాహసించలేకపోయాను. తర్వాత పది రోజులకు మరో ఉత్తరం — 'ఆ రోజంతా కంటికి నిద్ర లేదు. మిమ్మల్ని ఎంతగా తిట్టుకున్నానో. జరిగిందేదో జరిగిపోయింది. మళ్ళీ అలాంటి అవకాశం వచ్చింది. ఈ రోజైనా సాహసిస్తేనే డింభకుడికి రాజకుమారి లభిస్తుంది.

షరా : పిరికివాళ్ళకు ప్రేమించే హక్కు లేదు-. అని.


"ఆ రాత్రి భయపడుతూనే గోడ దిగి వాళ్ళింట్లో అడుగుపెట్టాను. ఆ అమ్మాయి ఉత్తరంలో రాసినట్లే నా కోసం కళ్ళల్లో ఒత్తులు వేసుకొని చూస్తోంది. నన్ను చూసీ చూడగానే మెడచుట్టూ చేతులు వేసి తీగలా అల్లుకుపోయింది. తలలో మల్లెపూల తావి, తనివితీరని కన్నె మోవి నన్ను ఉక్కిరి బిక్కిరి చేశాయి. సముద్రపు కెరటంలా ఆమె — తడిసిన ఇసుకలా నేను ... ఆ అనుభూతుల్ని జీవితం చివరి అంచువరకూ మరిచిపోలేను.

నాలో ఏ ప్రత్యేకతా లేదు. రచయితనో, గాయకుడ్నో, క్రీడాకారుడ్నో, చిత్రకారుడ్నో, నటుడ్నో... అమ్మాయిలు ఇష్టపడతారంటారు. నాలో ఏం చూసి ఆ అమ్మాయి అంతగా మనసు పడుతుందనేది నాకు అర్థంకాని పజిల్. అదే అడిగాను కుతూహలంగా.

'ఇష్టానికి కారణాలుండవు. మిమ్మల్ని చూసిన మొదటిసారే అది ఏర్పడింది. మనది పూర్వజన్మల బంధమేమో' అంది సమ్మోహనంగా.

ఆ తర్వాత ఏవేవో అడగాలనుకున్నా - ఆమె అడగనివ్వలేదు. అంతటితో ఆగాలనుకున్నా - తను

ఓ రోజు కిటికీ దగ్గర లెటర్ - వాళ్ళమ్మ వూరికి వెళ్తుందట, తమవైపు 'సందులో గోడకి నిచ్చెన వేసి వుంచుతాను, సరిగ్గా రాత్రి పన్నెండు గంటలకు రమ్మని ఆహ్వానం! ఈ రోజైనా సాహసిస్తేనే డింభకుడికి రాజకుమారి లభిస్తుంది షరా: పిరికివాళ్ళకు ప్రేమించే హక్కు లేదు.



ఆగనివ్వలేదు.

ఆ తొలిరేయి తర్వాత ఎన్ని రాత్రులు మా మధ్య గోడ మాకు దారి చూపించిందో, ఎన్ని సార్లు మాట్లాడుకున్నామో అంతా ఒక తీపి కల. ఆ అమ్మాయి వాళ్ళమ్మని ఎన్నో రకాలుగా బోల్తా కొట్టించి నన్ను కలుసుకునేది. ఎలిమెంటరీ స్కూల్లో చదువుతున్న చెల్లెలితో కావాలని తగవేసుకొని నాకు వినిపించేలా ఒంటరిగా గుడికో, హాస్పిటల్‌కో వెడుతున్నానని సూచించేది. అక్కడ నా కోసం ఎదురుచూసేది. ఇంట్లో రోగిష్టి తండ్రికి డాక్టర్ ప్రిస్క్రైబ్ చేసిన నిద్ర మాత్రలు వాళ్ళమ్మకు కాఫీలో కలిపిచ్చి రాత్రులు ఆమె బెడద లేకుండా జాగ్రత్త పడేది.

'మా అమ్మ ఒళ్ళు తగ్గడానికి రాత్రులు అన్నం మానేసి చపాతీలు తిని, కాఫీ తాగుతోంది. అది మనకు వరమైంది' అంటూ తన నిర్వాకాన్ని వివరించేది.

ఏ చప్పుడు వినిపించి నేను వులికిపడినా 'అది మా అమ్మ గురక. ఏం భయపడకండి' అంటూ నన్ను నవ్వించేది, కవ్వించేది.

ఇలా అడ్డూ అదుపూ లేకుండా సాగిన మా ప్రేమకు హఠాత్తుగా తెర పడింది. హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న వాళ్ళన్నయ్య సెలవు పెట్టి ఇంటి పనులు చూడ్డానికి వచ్చాడు. నేనతనికి భయపడి అతను వున్నన్నాళ్ళూ ఆమె ఉత్తరం రాసినా గోడ దాటే ధైర్యం చేయలేకపోయాను. చివరికి ఒక రాత్రి ఆ అమ్మాయే సాహసించి గోడకు నిచ్చెన వేస్తుండగా వాళ్ళన్నయ్యకు పట్టుబడిపోయింది. ఆ అమ్మాయిని భయపెట్టి అతను మా సంగతి తెలుసుకున్నాడు. గుట్టు రట్టు కాకుండా నన్ను హెచ్చరించి రూమ్ ఖాళీ చేయించాడు. ఆ అమ్మాయిని కొన్నాళ్ళు తనతో హైదరాబాద్ తీసుకొనిపోయాడు. ఆమె నెంత కట్టుదిట్టం చేశారోకాని ఆ తర్వాత ఒక ఉత్తరం కూడా రాయలేదు.

రెండేళ్ళపాటు ఆమెని చూసే అవకాశం కూడా లేకపోయింది. నిజానికి ఆమెను చూడకుండా వుండలేకే ఆఫీసర్ ప్రమోషన్ వచ్చినా వూరు వదలిపెట్టలేక అవకాశాన్ని వదులుకున్నాను. నా తోడు లేకుండా బ్రతకలేనని నా కోసం ఏ ఆడపిల్లా చెయ్యలేని సాహసం చేసిన ఆ అమ్మాయి రెండేళ్ళు దూరంగా మౌనంగా ఎలా వుండగలిగిందో నా కర్థం కాలేదు. కులం తక్కువ వాణ్ణని నాతో పెళ్ళికిష్టపడని ఇంట్లోవాళ్ళు ఆమెకు వేరే సంబంధాలు చూస్తున్నట్టు కూడా తెలిసింది.

రెండేళ్ళ తర్వాత అనుకోకుండా ఆ అమ్మాయి వూళ్ళోకొస్తే అతి కష్టమ్మీద ఓ సారి చూడగలిగాను. మాట్లాడ్డానికి వీలుపడలేదు. ప్రాణానికి కుని అసభ్యంగా ప్రవర్తించారు. మనిద్దరికి మాత్రమే తెగించి చీటీ రాసి పంపించాను. సమాధానం లేదు. ఆమె చెయ్యి దాటిపోతుందనే భయం నన్ను కలవరపెట్టింది. ప్రేమంటే తెలియని నన్ను ముగ్గులోకి దించి మురిపించి పిచ్చి ముదిరిన తర్వాత ఏమీ ఎరగనట్టు తన దారి తను చూసుకోవడం... నేను భరించలేకపోయాను.

ఆ అమ్మాయి దూరమైన తర్వాత ఆ బాధను తట్టుకోలేక ఆప్తులనుకున్నవాళ్ళతో నా కథను చెప్పి గుండె బరువు దించుకునేవాణ్ణి. కథ విన్నవాళ్ళంతా, 'ఆ అమ్మాయి నిన్ను ప్రేమించలేదు. అందుబాట్లో వున్న నీతో తన అవసరం తీర్చుకుంది. షి ఈజ్ ఎ మేనియాక్. ఆ అమ్మాయిని మరిచిపోవడం మంచిది' అని నాకు సలహా ఇచ్చేవారు.

నాకు మాత్రం గాఢమైన నమ్మకం — ఆమె నన్ను కామించలేదు — ప్రేమించిందని. ఆమె నన్నెంతగా ప్రేమించిందో తెలియడానికి భద్రంగా దాచుకున్న ఆమె రాసిన ప్రేమలేఖలు తప్పైనా సరే — మీకు చూపిస్తాను...''

తన దగ్గరున్న జిప్ బేగ్‌లో నుంచి ఆవేశంగా ఓ కవరుని తీసి — "అన్నట్టు మా ప్రేమ కథకు ముగింపు చెప్పలేదు కదూ. ఓ రోజు అనుకోకుండా పోస్ట్‌లో ఆ అమ్మాయి దగ్గర్నుంచి నాకీ ఆఖరి ఉత్తరం వచ్చింది. చదవండి ప్లీజ్... ఇందులో మిమ్మల్ని ఇబ్బంది పెట్టే విషయాలేవీ లేవు' అంటూ నలిగిపోయిన ఓ ఉత్తరాన్ని దివాకర్‌కి అందించాడు ప్రభు. దివాకర్ వద్దన్నా ప్రభు సంశయిస్తూనే ఆ ఉత్తరం చదివాడు దివాకర్!

ప్రభుగారికి

నేను మిమ్మల్ని ఎంతగానో ప్రేమించాను. కానీ ఇంట్లో మా వాళ్ళ ఆత్మహత్యా ప్రయత్నాలకు భయపడి మీతో రాలేకపోయాను. మరొకరితో పెళ్ళి జరిగినా భర్తకు నిజం చెప్పేసి యిద్దరికీ ద్రోహం చెయ్యలేనని చెప్పి మీ నీడలోకి రావాలనుకున్నాను. ఈలోగా మీరు తొందరపడి మన విషయం బహిరంగం చేసేశారు. ఓ ఆడపిల్ల ప్రేమిస్తే దాన్ని గర్వంగా, గొప్పగా చెప్పుకోవడం చాలామంది మగాళ్ళకున్న జబ్బు. దానికి మీరు మినహాయింపు కాదని నిరూపించుకున్నారు. మీ ప్రచారం వల్ల మీ మిత్రులు నన్ను చౌకబారుగా వూహించుకుని అసభ్యంగా ప్రవర్తించారు. మనిద్దరికి మాత్రమే తెలిసిన అనుభవాల్ని నోటి కొచ్చినట్టు కూశారు. ఆడది ఏమైనా భరిస్తుంది కానీ ఇలా అల్లరిపాలు కావడం మాత్రం సహించలేదు. తెలిసో తెలియకో పెళ్ళికి ముందు సాగించే ప్రేమ ఓ మధుర రహస్యం. అప్పటి ప్రణయం 'నిన్న కురిసిన పూలవాన'. ఆ పరిమళాలు ప్రేమికులకే పరిమితం. ఆ అనుభూతులు గుండెల్లో దాచుకోడానికే. వాటిని బయట పెట్టుకోవడం కుసంస్కారం. మీరు నాకు ముందే తాళి కట్టి వుంటే మన రహస్యాలు ఇలా ప్రచారం చేసేవారా?

మీ నిర్వాకంలో పాల లాంటి నా మనసు విరిగిపోయింది. చావు ఏ సమస్యకు పరిష్కారం కాదు గనుక గతాన్ని మర్చిపోయి పెళ్ళితో పునర్జన్మ నెత్తాలనుకుంటున్నాను. పెద్దల నిర్ణయానికి తలవంచడానికి నిశ్చయించుకున్నాను. మీకు ఏ మాత్రం సంస్కారం వున్నా - నా మీద ప్రేమ వున్నా దయచేసి నన్ను మర్చిపోండి.

ఒకనాటి మీ ప్రేయసి

ఉత్తరం చదవడం పూర్తిచేసిన దివాకర్ ప్రభు కళ్ళలోకి ప్రశ్నార్థకంగా చూశాడు.

"మీరు అక్షరాలు సరిగా రావన్న అమ్మాయి ఈ ఉత్తరం ...?''

"నాకూ అదే ఆశ్చర్యమనిపించింది. ఈ మధ్య కాలంలో ఆమె ఎంతగా ఎదిగిందో అర్థమైంది. ఆమె కోరిక ప్రకారం ఈ ఊరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వచ్చేశాను. కాని ఆమెను మర్చిపోవడం నా వల్ల కాదు. అందుకే ఈ కొత్త అలవాట్లు. నేను చేసింది తప్పే కావచ్చు. కానీ నా ఆత్రుత అలాంటిది. ఆమె నన్ను అసహ్యించుకోకుండా నా మనసు అర్థమయ్యేలా నా మీద కథ రాస్తారు కదూ ...'' ప్రభు కంఠంలో హేమంత హిమంలో తడిసిన ఆర్ద్రత.

"సారీ, నేను మీ కథ రాయను. వీలైతే సుఖాంతం చేయడానికి ప్రయత్నిస్తాను. ఆ అమ్మాయి పేరు మధు అయితే ...'' గంభీరమైన దివాకర్ మాటలకు ఉలిక్కి పడ్డాడు ప్రభు.

"అరె ... ఆ అమ్మాయి పేరు మధు అని మీకెలా తెలిసింది?''

"మధు నాకు కాబోతున్న భార్య గనుక! అంత అద్భుతమైన ఉత్తరం చదివి కూడా మీ ప్రేమ కథ మళ్ళీ చెప్పడం మీ తప్పైనా, అది మేలుకే జరిగింది. మీ జీవితాల్లో మళ్ళీ పూలవాన కురిపించడానికి నా ప్రయత్నం నేను చేస్తాను. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్'' ప్రభు చెయ్యందుకొని కుర్చీలోంచి లేచాడు దివాకర్.



ఇంట్లో రోగిష్టి తండ్రికి డాక్టర్ ప్రిస్క్రైబ్ చేసిన, నిద్రమాత్రలు వాళ్ళమ్మకు కాఫీలో కలిపిచ్చి రాత్రులు ఆమె బెడద లేకుండా జాగ్రత్తపడేది. కావాలని చెల్లెలితో తగవేసుకుని తను ఒంటరిగా ఎటు వెడుతున్నదో బిగ్గరగా చెప్పేది... ఎన్నిసార్లు కలిసామో... అంతా ఒక తీపికల.